# 38. గణనాథ నాయనారు

గణనాథార్ సర్కాలిలో నున్న పవిత్ర బ్రాహ్మణుడు. పరమ శివభక్తుడు. అందరూ ఆయన విశిష్ట జీవనమును కొనియాడేవారు. భక్తితో ఆయన దగ్గరకు సలహాల నిమిత్తము వచ్చేవారు. వచ్చిన ప్రతివానికి వారు జూపిన కొలది చేయగల దేవాలయ పనిని ఒక దానిని అప్పజెప్పేవాడు. ఒకరు దేవాలయమును పరిశుభ్రముగా వుంచేవారు. ఒకరు పూలమాలలు దేవునికి గ్రుచ్చి ఇచ్చేవారు. ఒకరు తోటపని చేసేవారు. ఒకరు దేవునికి దీపములు అమర్చేవారు.

వారికి భక్తి ప్రపత్తులు నేర్పి వారిని మంచి శివభక్తులనుగా చేసేవాడు. జ్ఞాన సంబంధార్ యెడ బహుప్రీతి. ఈ పనుల మూలాన్ని పరమ శివునికి గణనాథార్‌పై మంచి కృప గల్గింది.

భక్తి విషయంలో ఇంకో సులభమైన ప్రక్రియ వుంది.

దేవుని గూర్చి, దైవలీలలను గురించి, భక్తిని గూర్చి ఇతరులతో సంభాషించడం. ఈ పని మూలాన్ని నీ ఆధ్యాత్మిక వికాసము వెల్లివిరుస్తుంది. ఎవరు అనవసర ప్రసంగము చేయరు. నీవు చేయనీయవు. నీ వర్తన కొందరికి ముందర రుచింపకపోవచ్చు. కాని త్వరలో వారంతటవారే నిన్ను అవగాహన చేసికొని నీకాలము వృథా చేయరు. అప్పడు చాలామందిని దైవము, ధర్మముల యెడ ఆకర్షితులనుగా చేసి వారి మనస్సును దైవము మీద కేంద్రీకృతము చేయవచ్చును. ఈ యోగ ప్రక్రియ మీకు గూడ ఉపయోగపడుతుంది. కృషి చేయండి. అద్భుతమైన పరిణతను విశేషాల్ని చూడండి!.

****